# అంతఃపుర రక్షణ

## —విశ్వనాథ పావనిశాస్త్రి

జమిందార్ జయజయరావు ఢిల్లీ సభకి వెళ్లాడు. పది రోజులైదాకా రాడు.

వచ్చేదాకా అంతఃపుర రక్షణకి మంత్రి కుమారుడైన రత్నాంగుణ్ణి నియమించాడు.

రత్నాంగుడు యువకుడు. నీతిశాస్త్ర కోవిదుడు. రాజధానిలో అనేకమంది వీరులకి యోగ విద్యా గురువు. ఏడాదికి ఏడు వారాలు హిమాలయాలలో గడుపుతాడని ప్రతీతి.

రత్నాంగుణ్ణి చూస్తున్నకొద్దీ జమిందారిణి జాళువా రాణికి నిద్ర పట్టడంలేదు.

జమిందారు నగరం వదిలి నాలుగు రోజులైంది. ఊహ తెలిసినప్పటినుంచి ఆవిడ ఏనాడూ ఒంటరిగా పడుకోలేదు. సుఖంగా నిద్రపోయి నాలుగు రోజులైంది. అప్పుడే నాలుగు రాత్రిళ్లు నాశనమై పోయాయి! ఇంక వీల్లేదు......

అయిదో రోజు అర్థరాత్రి! పక్షి ఈకతో ఏదో వ్రాస్తున్న రత్నాంగుడికి జమిందారిణి నుంచి అత్యవసరంగా ఏదో పిలుపు వచ్చింది.

ఉన్నవాడున్నట్టుగా అంతఃపురంలోకి ప్రవేశించిన రత్నాంగుడికి వెనకగా మహాద్వారం మూసుకుపోయింది. అది మహారాణిగారి శృంగార మందిరం! మసక మసక మాణిక్య కాంతుల మధ్య ఎదురుగా మకర తల్పం! తల్పం మీద లేత గులాబీ పట్టు పరుపులు! పరుపుల మీద ఒళ్లు విరుపులతో మహారాణి! చుట్టూ ఆంతరంగిక సఖీమణులు!

ద్రాక్షా సారాయం అందిస్తున్న గాంధారవల్లి!
చామరం వీస్తున్న చంద్రరేఖ!
తాంబూలం అందిస్తున్న తామ్రహిలిక!
పుష్పాలంకరిస్తున్న పుష్పగంధి!

నలుగురూ మహారాణి పుట్టింటి నుంచి వచ్చిన హెగ్గడికత్తెలు. చేతిలో ఖడ్గాలుంటే నాలుగు వందల మందిని నరికేయగలరు. లేకపోతే నలభై మందిని నమిలేయగలరు. ఖడ్గ యుద్ధం, మల్ల యుద్ధాలలో వాళ్ల ప్రజ్ఞ అలాంటిది.

నలుగురూ నాలుగు వన్నెల ఢక్కామస్లిన్ చీరలు కట్టారు. చీరల నేతలో మధ్య మధ్య అల్లిన వెండి దారాల మీద దీపకాంతులు పడి తళతళ లాడడంతో వాళ్ల శరీరాల మీద చీరలున్నట్టు తెలుస్తోంది. కుచ్చిళ్ల దగ్గర చిక్కదనం మిగతాచోట లేకపోవడం బట్టి



వాళ్ల శరీరాల మీద చీరలున్నట్టు తెలుస్తోంది. గాలి కెగురుతున్న పైటల్ని తిరిగి వక్షోజాల మీదకి వేసు కునే - ఆ ప్రయత్నాల వలన వాళ్ల శరీరాల మీద చీరలున్నట్టు తెలుస్తోంది. నడుం దగ్గర బిగించిన వడ్డాణాల పక్కనుంచి వేళ్లాడుతున్న ఖడ్గాల్ని బట్టి - ఆ ఖడ్గాల ఒరల చివళ్ళు, చీరల అంచుల చివళ్లతో ఒరుసుకోవడాన్ని బట్టి వాళ్ల శరీరాల మీద చీర లున్నట్టు తెలుస్తోంది. లేకపోతే ఆ మసక కాంతులలో వాళ్ల శరీరాలమీద చీరలున్నట్టు మన్మధుడికి తెలు స్తుందా?

అడుగుపెట్టంగానే కనబడిన ఆ దృశ్యానికి బండ రాయైనా పురుషుడుగా మారుతుంది. కాని పురుషు డైన రత్నాంగుడు ఎందుకో బండరాయైపోయాడు.

"రావోయ్ నా రత్నాంగా!" అంది రాణి! రాలేక పోయాడు రత్నాంగుడు.

మకర తల్పం దిగి, కదిలి రాసాగింది రాణి! ఆమె ఒంపుసొంపుల్ని దాచలేని ఆ పల్చని చీర, ఆమె ఒంపుసొంపుల్లో ఒదిగిపోయింది. కాని ఆ ఒంపు సొంపులకి ఎదగలేకపోయాడు రత్నాంగుడు.

మరులు మాతంగి తీగ తొక్కినట్టుగా రత్నాం గుడి చుట్టూ కొంతసేపు తిరిగింది జాళువా రాణి! ఆమె గమన కౌటిల్యానికి, పైట అంచున కుట్టిన ముత్యాల బరువుకీ తాళలేని చీర జారిపోయింది.

రాయిలా నిలబడ్డ రత్నాంగుడి మెడచుట్టూ తమలపాకు తీగల్లాటి తన చేతులు పెనవేసింది రాణి! ముత్యాల్లాటి పలువరుసతో రత్నాంగుడి ముని పెదవి కొరికింది. తామర మొగ్గల్లాటి తన వక్షోజాల మధ్య అతని బుగ్గల్ని నొక్కింది.

అరగంట సేపు అనేక విధాల ప్రయాసపడింది జాళువా రాణి! ఆ అరగంటా రత్నాంగుడు శిలా ప్రతిమ!

మకర తల్పం మీద అంగార శిల్పంలాగా కూల బడిపోయింది జాళువా రాణి! లేత గులాబీ పట్టు దుప్పటి కాలుతున్న వాసన ముక్కుపుటాల్ని సోకిన రత్నాంగుడు కొద్దిగా కదిలాడు.

కదిలిన రత్నాంగుడిని కనురెప్ప పాటులో వివ స్త్రుణ్ణి చేశారు హెగ్గడికత్తెలు! వివస్త్రుడైన రత్నాం గుడిని చూడంగానే వారి చేతుల్లోని ఖడ్గాలు అప్రయ త్నంగా నేల జారాయి! "ఛీ! శిఖండీ!" అని కేక పెట్టి మూర్ఛపోయింది మహారాణి!

* * *

తరువాత తొమ్మిది నెలలకి - జమిందారూ జాళువా రాణీ పాచికలాడుతుండగా వార్త—

"ప్రభూ! మహాయోగి రత్నాంగుల వారి భార్య మగ శిశువును ప్రసవించిందట"

జాళువా రాణి ఎగతాళిగా నవ్వబోయింది. హెగ్గడికత్తెలు ఆశ్చర్యపోయారు.

"డాడీ! నిన్న రాత్రి నేను పన్నెండు గంటల వరకు చదువుకున్నా"

"అబద్ధాలు చెప్పకు. నిన్న పదింటికి కాలనీ మొత్తం కరెంటు పోయింది."

"పోతే పోయిందేమో కానీ, నేను సీరియస్‌గా లెక్కలు చేసుకుంటూ ఆ విషయం గమనించ లేదు".

\- గొల్లపూడి శైలజ


సంతృప్తికరమైన సేకరణ









సంతృప్తికరమైన సేకరణ. జీవితంలోని ఆనందభరితమైన సమయాలను మరింత మనోరంజకముగా పునశ్చరణ చేసుకోవచ్చును. సఫలవంతముగా నవోత్సాహముతో పురోగమించి, జీవితమును రమణీయముగా రూపొందించుకోవచ్చును. సాండూ వారి విమ్‌ఫిక్స్‌తో మీరు కూడా జీవితంలోని అసలైన సఫలతను సంతోషమును సాధించకలరు.

**విమ్‌ఫిక్స్** జీవితములో అత్యావశ్యకమైన ఆనందాన్ని అందించి పురుషునికి తిరిగి యవ్వనమును, పునరుద్ధరింపబడిన శక్తిని ప్రభావకరముగా తెచ్చుటకు పేరొంది, చాలాకాలము వాడి చూడబడిన పదార్థములు కల ప్రత్యేకమైన ఫార్ములా కలది.

**విమ్‌ఫిక్స్‌తో నవోత్సాహాన్ని పొందండి, ఆనందభరితంగా జీవించండి.**

DATTATRAYA KRISHNA SANDU BROS CHEMBUR PRIVATE LTD.

సాండూ ఉత్పత్తి
శరీర-స్వాస్థ్యం సేవామహే.

3-3-73/6-7-8 కుచ్‌బిగూడ,
ప్రభాత్ టాకీస్ వెనుక,
హైదరాబాద్-500 027.

డి.కే. సాండూ బ్రదర్స్
(చెంబూర్) ప్రై. లి.

AD HOUSE/1299 TEL